


# రొమ్ము – chest

*యేసయ్య ఉన్నతమైన నామమునకు మహిమ కలుగును గాక!*

మూలవాక్యం : యోహాను 21:20 **పేతురు వెనుకకు తిరిగి, యేసు ప్రేమించిన వాడును, భోజనపంక్తిని ఆయన రొమ్మున ఆనుకొని ప్రభువా, నిన్ను అప్పగించువాడెవడని అడిగిన వాడునైన శిష్యుడు తమ వెంట వచ్చుట చూచెను.**

1. **ప్రవక్త రొమ్ములో అద్భుతము :** నిర్గమ 4:6 మరియు యెహోవా నీ చెయ్యి నీ రొమ్మున ఉంచుకొనుమనగా, **అతడు(మోషే) తన చెయ్యి రొమ్మున ఉంచుకొని దాని వెలుపలికి తీసినప్పుడు ఆ చెయ్యి కుష్ఠము గలదై హిమము వలె తెల్లగా ఆయెను.**
2. **యాజకుని రొమ్మున న్యాయము :** నిర్గమ 28:30 మరియు నీవు న్యాయ విధాన పతకములో ఊరీము తుమ్మీము అనువాటిని ఉంచవలెను; అహరోను యెహోవా సన్నిధికి వెళ్లునప్పుడు అవి అతని రొమ్మున ఉండునట్లు **అహరోను యెహోవా సన్నిధిని తన రొమ్మున ఇశ్రాయేలీయుల న్యాయవిధానమును నిత్యము భరించును.**
3. **నాయకుని రొమ్మున నడిపింపు :** సంఖ్యా 11:12 నేనే యీ సర్వ జనమును గర్భమున ధరించితినా? నేనే వీరిని కంటినా? **పాలిచ్చి పెంచెడు తండ్రి పసిపిల్లను మోయునట్లు నేను వీరి తండ్రులకు ప్రమాణపూర్వకముగా ఇచ్చిన దేశ మునకు వీరిని నీ రొమ్మున ఎత్తుకొని పొమ్మని నాతో చెప్పుచున్నావు.**
4. **కాపరి రొమ్మున భద్రత :** యెషయా 40:11 గొఱ్ఱెల **కాపరి** వలె ఆయన తన మందను మేపును తన బాహువుతో గొఱ్ఱపిల్లలను కూర్చి **రొమ్మున ఆనించుకొని మోయును పాలిచ్చు వాటిని ఆయన మెల్లగా నడిపించును.**
5. **తండ్రి రొమ్మున భద్రత :** యెషయా 49:22 ప్రభువగు యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు నేను జనముల తట్టు నాచేయి యెత్తుచున్నాను జనముల తట్టు నా ధ్వజము ఎత్తుచున్నాను **వారు నీ కుమారులను రొమ్మున నుంచుకొని వచ్చెదరు నీ కుమార్తెలు వారి భుజములమీద మోయబడెదరు.**
6. **అబ్రాహాము రొమ్మున విశ్రాంతి :** లూకా 16:22 **ఆ దరిద్రుడు(లాజరు) చనిపోయి దేవదూతలచేత అబ్రాహాము రొమ్మున (ఆనుకొనుటకు) కొనిపోబడెను.** ధనవంతుడు కూడ చనిపోయి పాతిపెట్టబడెను.
7. **దేవుని రొమ్ము :** యోహాను 1:18 ఎవడును ఎప్పుడైనను దేవుని చూడలేదు; **తండ్రి రొమ్మున నున్న అద్వితీయ కుమారుడే ఆయనను బయలుపరచెను.**

8. యేసు క్రీస్తు రొమ్ము ....... ఆయన ప్రేమించిన వారి కొరకు : యోహాను 13:23 ఆయన శిష్యులలో యేసు ప్రేమించిన యొకడు(యోహాను) యేసు రొమ్మున ఆనుకొనుచుండెను.

9. యౌవ్వన కాలపు భార్య రొమ్ములో తృప్తి కలదు: సామె 5:19 ఆమె అతి ప్రియమైన లేడి, అందమైన దుప్పి ఆమె రొమ్ముల వలన నీవు ఎల్లప్పుడు తృప్తినొందుచుండుము. ఆమె ప్రేమ చేత నిత్యము బద్ధుడవైయుండుము.

10. పరస్త్రీ రొమ్మును కౌగలించు కొనకూడదు : సామెతలు 5:20 నా కుమారుడా, జార స్త్రీయందు నీవేల బద్ధుడవై యుందువు? పరస్త్రీ రొమ్ము నీవేల కౌగలించుకొందువు?

## ALERTS :

1. తండ్రి లేకపోతే పిల్లలను తల్లి రొమ్ము నుండి లాగేవారు కలరు: యోబు 24:9 తండ్రిలేని పిల్లను రొమ్మునుండి లాగువారు కలరు. వారు దరిద్రులయొద్ద తాకట్టు పుచ్చుకొందురు.

2. పాపములు రొమ్ములో కప్పుకుంటారు, కప్పుకుంటే వేషధారులు : యోబు 31:33-34 ఆదాము చేసినట్లు నా దోషములను దాచి పెట్టుకొని మహా సమూహామునకు భయపడియు కుటుంబముల తిరస్కారమునకు జడిసియు నేను మౌనముగా నుండి ద్వారము దాటి బయలు వెళ్లక రొమ్ములో నా పాపమును కప్పుకొనిన యెడల పరమునన్నున్న దేవుని దృష్టికి నేను వేషధారినవుదును.పాపములు రొమ్ములో కప్పుకుంటారు కప్పుకుంటే వేషధారులు ఒప్పుకొని విడిచితే నీతిమంతులు.

3. మారకపోతే వచ్చే శిక్ష : విలాప 2:12 గాయమొందిన వారై పట్టణపు వీధులలో మూర్ఛిల్లుచు తల్లుల రొమ్ము నానుకొని అన్నము, ద్రాక్షారసము ఏదియని తమ తల్లుల నడుగుచు ప్రాణము విడిచెదరు.

## ముగింపు :

ఆదాము పాపము దాచుకున్నాడు. ఒప్పుకొనక కప్పుకున్నాడు. కనుక యోబు నేనలా చేస్తే వేషధారి నవుతానన్నాడు. మనం కూడా పాపములు ఒప్పుకోవటానికి మంచి సమయాన్ని ఏర్పాటు చేసుకోవాలి. అదే Lent కాలము. వేషధారులు నీతిమంతులుగా మార్చబడే కాలం. అలా ఒప్పుకొని క్రీస్తు రక్తంలో కడుగుకొని నీతిమంతులుగా నిర్మలులుగా తయారుకావడం దేవుని చిత్తం. ఆ దైవ చిత్తాన్ని నెరవేర్చులో మనం కొనసాగుదాం.

సర్వ సృష్టికర్తయైన దేవుడు మిమ్ములను తన రక్తం చేత ఆత్మ చేత కడిగి పరిశుద్ధులనుగా చేయును గాక ఆమెన్. ఆయన రొమ్ములో మనం భద్రపరచబడుదుము గాక. ఆమెన్.....ఆమెన్.....ఆమెన్....